## తారు రోడ్డు పనులకు శంకుస్థాపన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని నక్కల మెట్ట నూతులు గ్రామంలో సుమారు రూ.1.50 కోట్లు విలువైన తారు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుభద్ర, ఎంపీటీసీ రాజేశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి ఉపసర్పంచ్ రాంబాబు, టీడీపీ నాయకులు ముక్కల మహేష్, జనసేన పార్టీ నాయకుడు రాంబాబు, వైసీపీ నాయకుడు కృప, టీడీపీ నాయకుడు రాజు తదితరులు హాజరయ్యారు. గ్రామస్థుల సమక్షంలో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది.గ్రామ అభివృద్ధి దిశగా జరుగుతున్న ఈ పనులు ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలను అందిస్తాయని స్థానిక ప్రజాప్రతినిధులు అన్నారు.

## రింతాడ పంచాయతీ పరిధిలో డస్ట్‌బిన్ పంపిణీ కార్యక్రమం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీటి మండలం రింతాడ పంచాయతీ పరిధిలోని మర్రిపాలెం, అరటిచెట్ల వీధి, కాకరపాడు గ్రామాలలో పంచాయతీ ఆధ్వర్యంలో డస్ట్‌బిన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, రింతాడ పంచాయతీ అధ్యక్షులు కొయ్యం ఇమ్మానుయేల్ (సిద్దు), జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇమ్మానుయేల్ మాట్లాడుతూ, గ్రామస్థులు పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తడి చెత్త %-% పొడి చెత్త విభజనపై అవగాహన కల్పిస్తూ రీసెర్చ్ పర్సన్ సాగిన బ్రాహ్మజీపాడల్ గ్రామస్తులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో రింతాడ ఎంపీటీసీ కిల్లో ఈశ్వరమ్మ, పేసా కార్యదర్శి గేమ్మిలి యేసు, వార్డ్ నంబర్ సభ్యులు నవీన్, త్రినాధ్, జనసేన యువ నాయకులు గేమ్మిలి సతీష్, కొర్రా పెద్దబ్బాయి, కృష్ణ, కాకరి బాలన్న, గేమ్మిలి భీమరాజు, కాకరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 13వ తేదీ నా ఐటిడిప ముట్టడి ని జయప్రదం చెయ్యండి.

- ఆదివాసీ నిరుద్యోగుల సంఘం,
- ఆదివాసీ స్పెషల్ డిఎస్సి కమిటీ సాధన పిలుపు



**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 11:**
5వ షెడ్యూల్ ప్రాంతంలో 100% ఉద్యోగ రిజర్వేషన్ కొరకై ఈనెల 13వ తేదీన పాడేరు ఐటిడిఏ ముట్టడి కి జయప్రదం చేయండి.
ఆదివాసీ నిరుద్యోగుల సంఘం, ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ పిలుపు.
పాడేరు ఆదివాసి గిరిజన సంఘం కార్యాలయంలో ఆదివాసి నిరుద్యోగుల సంఘం ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.
ఈ సమావేశంలో ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ ఎస్ సత్యనారాయణ ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మపుడాల్ కో కన్వీనర్ భాను సిహెచ్ రావు మాట్లాడడం జరిగింది.
వారు మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో 100% ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తామని ముఖ్యమంత్రి అనేక సందర్భాల్లో హామీ ఇవ్వడం జరిగింది హామీ అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వలన ఆదివాసి నిరుద్యోగులు ఈ మెగా డీఎస్సీలో 4000 మందికి రావలసిన ఉద్యోగాలు నాన్ ట్రైబల్ కు కట్టబెట్టడం జరిగింది దీని ఫలితంగా ఆదివాసి ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయి తీవ్ర నిరాశకు గురి అవ్వడం జరిగింది. ఆదివాసి ప్రాంతంలో ఐటీడీఏ ల పరిధిలో ప్రాజెక్ట్ ఆఫీసర్ పర్యవేక్షణలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసి ప్రాంతంలో ఆదివాసి అభ్యర్థులకు ఉద్యోగ నియామకాలు చేపట్టాల్సి ఉన్నా ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడం వలన ఈ నెల 13వ తేదీన ఐటీడీఏ ముట్టడి నిర్వహిస్తున్నాము.
కావున ఐటీడీఏ పరిధిలో గల 11 మండలాల నుంచి యువత నిరుద్యోగులు డీఎస్సీ అభ్యర్థులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుచున్నాము.
ఈ కార్యక్రమంలో ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా నాయకులు డిపి శంకర్, రాము, వినయ్, సురేష్ మౌనిక, స్వాతి మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి రూ. 42 వేల కోట్ల

# జిల్లాలో 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన' ప్రారంభం.







**పాడేరు, పెన్ పవర్,అక్టోబర్ 11:** అన్నదాతల గౌరవార్థం, సుసంపన్న భారత్ నిర్మాణంలో భాగంగా ప్రధానమంత్రి గౌరవనీయులు శ్రీ నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా రూ. 42 వేల కోట్లకు పైగా విలువైన వ్యవసాయ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు.
ఇందులో భాగంగా పీఎం ధన్ ధాన్య కృషి యోజన' మరియు 'పప్పు ధాన్య ఆత్మ నిర్భరత పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి అల్లూరి సీతారామ రాజు పాడేరు జిల్లాలో కలెక్టరెట్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పాల్గొన్నారు.
దేశవ్యాప్తంగా వంద జిల్లాలలో అమలు చేయనున్న 'ధన్ ధాన్య కృషి యోజన' పథకానికి అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎంపిక కావడం చాలా అభినందనీయమని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరేళ్ల పాటు అమల్లో ఉండే ఈ పథకం ద్వారా జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకత పెంపులో భాగంగా కీలక మార్పులు రానున్నాయని తెలిపారు.
ఈ పథకం ముఖ్యంగా పంటల మళ్లింపు, మార్పిడి విధానాల ద్వారా లాభసాటి సాగుకు ప్రోత్సాహం అందిస్తుంది. నీటి పారుదల సౌకర్యాల మెరుగుదల, స్థిరమైన వ్యవసాయ పద్ధతుల ఆచరణపై దృష్టి సారిస్తుంది. అంతేకాక, పంచాయతీ, మండల స్థాయిలో పంట కోత అనంతర నిల్వ సౌకర్యాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నారు. ?దీర్ఘ, స్వల్ప కాలిక రుణాల లభ్యత సులభతరం చేయడం ద్వారా రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం, గ్రామీణ వ్యవసాయ స్వరూపాన్ని మార్చడం, ఆర్థికంగా వెనుకబడిన సన్న, చిన్నకారు రైతుల్ని ఆదరించడం ద్వారా ఆత్మనిర్భార్ భారత్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాలనేది ఇందులో ప్రధాన లక్ష్యం ?ప్రకృతి వ్యవసాయంలో అంతర పంటలు సాగుచేయడం ద్వారా సంవత్సరం అంతా దిగుబడులు సాధించవచ్చున్నారు. జిల్లా వ్యవసాయ అభివృద్ధికి రైతులందరూ సంఘాలుగా ఏర్పడి సాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ?దేశవ్యాప్తంగా వ్యవసాయ మౌళిక సదుపాయాల నిధి, పశుపాలన, మత్స్యపాలన మరియు ఆహార ప్రాసెసింగ్ రంగాలలో మరో 1100కి పైగా ప్రాజెక్టుల ప్రారంభం మరియు శంకుస్థాపన కూడా ఈ సందర్భంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మక చైర్మన్ వంపూరు గంగులయ్య, బిజెపి గిరిజన మోర్చా నాయకులు పాంగి రాజారావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్. నంద్ సహా ఇతర జిల్లా అధికారులు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సభ్యులు, రైతులు, స్వయం సహాయక సంఘ సభ్యులు ఉన్నారు.

## ప్రజల ఆదాయం రెట్టింపు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గుంట బుజ్జి బాబు**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్11:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని జీకే వీధి పంచాయతీలో నక్కల మెట్ట గ్రామంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని జీకే వీధి టీఎన్ఎస్ఎఫ్ తరపున ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జి బాబు మాట్లాడుతూ, "పేద మరియు మధ్య తరగతి ప్రజల కోసం అనేక సంస్కరణలను తెచ్చి, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయడమే ఎన్డిఎ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు.ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా టీ.డి.పి కార్యదర్శి ముక్కలి మహేష్, పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జిల్లా గ్రామ సచివాలయ జిల్లా కార్యవర్గ భేటీ






**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జిల్లా కార్యవర్గ సమావేశంలో భాగంగా పాడేరు డివిజన్ మండల అధ్యక్షుడు కార్యదర్శి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సమావేశంలో నూతనగా ఎన్నికైన మండల కమిటీలను ఉద్దేశించి జిల్లా నాయకులు లకే నాని పాత్రుడు, మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గం మండల బలోపేతానికి అందరూ తమవంతు బాధ్యతగా కృషి చేయాలని, ఉద్యోగుల మండల స్థాయి సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కరించేలాగా కమిటీ చొరవ తీసుకోవాలని అన్నారు, ఉద్యోగులకు రావలసిన రెండు నేషనల్ ఇంక్రిమెంట్లు అలాగే ఆరు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న ప్రతి ఉద్యోగికి స్పెషల్ ఇంక్రిమెంట్ అన్ని సచివాలయ శాఖల ఉద్యోగులకు స్పష్టమైన ప్రమోషన్ ఛానలు మరియు జాబ్ చార్ట్ ని ఏర్పాటు చెయ్యాలని చేసే దిశగా అలాగే డోర్ టు డోర్ సర్వీసుల నుండి మినహాయింపు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పూజారి సత్యవతి, ఉబ్బేటి నరేష్ గుజ్జలి చంద్రశేఖర్, పాంగి రవికుమార్ పాడేరు మండల అధ్యక్షులు సిహెచ్ అనిల్, అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు సంఘ సభ్యులు హాజరవడం జరిగింది.

## కొత్తపాలెం గ్రామంలో రోడ్డుపై ఏర్పడ్డ భారీ గుంతలను పూడ్చిన వైసిపి నేతలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 11:**అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీలోని కొత్తపాలెం గ్రామం వద్ద వంచుల చెరపల్లి వెళ్లే మార్గంలో ఏర్పడిన భారీ గుంతలు స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న నేపథ్యంలో, సమస్యను తీవ్రంగా తీసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షులు వనపల రాజేష్ నాయకత్వంలో వైసీపీ నాయకులు స్వయంగా రంగంలోకి దిగారు.ప్రజల ప్రయాణానికి ఆటంకం కలిగిస్తున్న ఈ గుంతలను రాళ్లతో పూడ్చి, తాత్కాలికంగా మార్గాన్ని మునుపటి స్థితికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ అధ్యక్షులు అరడ సత్తిబాబు, మండల వైసీపీ కార్యదర్శి పోత్తూరు గంగరాజు, పార్టీ సీనియర్ నాయకులు గణపతి, ఇతర నాయకులు బూడిద జానకిరావు, నర్సి కృష్ణ, కొర్ర రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ పార్క్‌లో యాంటీ డ్రగ్ గ్లో థీమ్ పార్క్ ప్రారంభం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 11 :** నగరంలోని సెంట్రల్ పార్క్‌లో వీఎమ్ఆర్డిఎ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన యాంటీ డ్రగ్ మరియు గ్లో థీమ్ పార్కును కేంద్ర మంత్రి రామ్మో హన్ నాయుడు శనివారం వర్చ్యువల్‌గా ప్రారంభించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి యువ తలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేం దుకు సమాజం అంతా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వాడకం కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాదు, కుటుంబం మరియు సమాజానికి కూడా ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వీఎమ్ఆర్డిఎ చైర్మన్ ప్రణవ్ , కమిషనర్ విశ్వనాథన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.
డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, యువత భవిష్యత్తు కోసం మత్తు రహిత సమాజ నిర్మా ణం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ థీమ్ పార్క్ యువతలో అవగాహన పెంచుతూ, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహిం చడమే లక్ష్యమని అన్నారు.
వీఎమ్ఆర్డిఎ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన ఈ గ్లో థీమ్ పార్క్ విశాఖలో ఆకర్షణీయ ప్రదేశంగా రూపుదిద్దుకోనుంది.

